ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 05.05.2024 సమయం 1905 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరి ఈరోజు హైదరాబాద్ చుట్టుప్రక్కల సుమారు 15 వందల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.
2. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, జపాన్ రక్షణ శాఖ మంత్రి జనరల్ నకాతనితో ఈరోజు న్యూఢిల్లీలో ద్వైపాక్షిక సమావేశం జరిపారు.
3. కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి అమిత్ షా అధ్యక్షతన న్యూఢిల్లీలో కొత్త నేర చట్టాల అమలు సమీక్షా సమావేశం జరుగుతోంది.
4. ఐపిఎల్ క్రికెట్ లో భాగంగా ఈ సాయంత్రం హైదరాబాద్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు – ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుతో తలపడ తుంది.

GADKARI – HYDERABAD

కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరి ఈరోజు తెలంగాణాలోని హైదరాబాద్ చుట్టుప్రక్కల 15 వందల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వీటిలో బి.హెచ్.ఈ.ఎల్, అంబర్ పేట్ ఫ్లై ఓవర్, ఆరామ్ ఘర్ నుంచి శంషాబాద్ వరకు సిగ్నల్ లేని ఆరు వరుసల జాతీయ రహదారి ఉన్నాయి. ఈ సాయంత్రం అంబర్ పేట్ లో గడ్కరి ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తారు. శంషాబాద్ సమీపంలోని ఖన్హా శాంతి వనంలో గ్రామీణ వ్యాపారులను సాధికారులను చేసే హార్ట్ ఫుల్ నెస్, పే పాల్స్ బయోచార్ కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ కేంద్రంలో నైపుణ్యాభివృద్ధి అందిస్తారు. జంతు వ్యర్థాల నుంచి తయారు చేసే బొగ్గు ఉత్పత్తిలో గ్రామీణ ఔత్సాహిక వ్యాపారులకు సామర్థ్య పెంపునందిస్తారు. ఈ కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ సంస్థ అధ్యక్షులు కమలేష్ పటేల్, సీనియర్ డైరెక్టర్ పేపాల్ నాథ్ పరమేశ్వరన్ తదితరులు పాల్గొననున్నారు.

MSL

GADKARI – ROADS

కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలంగాణ రాష్ట్రంలోని సిర్పూర్ కాగజ్‌నగర్‌లో 3 వేల 900 కోట్ల రూపాయల విలువైన బహుళ రోడ్డు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, తెలంగాణ రాష్ట్రానికి మెరుగైన రోడ్లు, మౌలిక సదుపాయాలను అందించడానికి కేంద్రం కట్టుబడి ఉందని అన్నారు. రాబోయే 3-4 సంవత్సరాలలో తెలంగాణలో 2 లక్షల కోట్ల రూపాయల హైపే పనులు జరుగుతాయని ఆయన చెప్పారు.

(సౌండ్ బైట్)

కొత్తగూడెం లేదా ములుగు వంటి ఏ మారుమూల ప్రాంతాల నుండి అయినా 4-5 గంటల్లో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు చేరుకోవచ్చని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. సూర్యాపేట నుంచి

దేవరపల్లె వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేల నిర్మాణం జరుగుతుందని, నాగ్ పూర్ నుంచి విజయవాడకు ఇప్పటికే కారిడార్ నిర్మాణం ప్రారంభమైందని చెప్పారు. భద్రాచలం, బాసర, మేడారం పుణ్య క్షేత్రాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తామన్నారు.

వచ్చే సంవత్సరం మార్చి కల్లా ఇందౌర్, హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం పూర్తవుతుందని చెప్పారు.

ఈ సందర్భంగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో రహదారుల అనుసంధానం మెరుగుపరచడానికి కేంద్రం నిరంతర కృషి చేస్తున్నందున, రాష్ట్రంలోని 33 జిల్లాలకు గాను 32 జిల్లాలతో ఇప్పుడు రాష్ట్ర రాజధాని రహదారులతో అనుసంధానం జరిగిందని అన్నారు. అంతకుముందు, హోం శాఖ సహాయ మంత్రి బి సంజయ్ కుమార్ మాట్లాడుతూ, గత 10 సంవత్సరాలలో తెలంగాణలో రహదారుల అభివృద్ధి కోసం కేంద్రం 1.25 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని చెప్పారు.

(MSL/PTC ASFB)

EVE. INDIA-JAPAN DEFENCE MIN

రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, జపాన్ రక్షణ శాఖ మంత్రి జనరల్ నకాతనితో ఈరోజు న్యూఢిల్లీలో ద్వైపాక్షిక సమావేశం జరిపారు. వీరి సమావేశంలో ఉగ్రవాదం అన్ని రూపాలను ఖండించారు. ఇరు దేశాల మధ్య రక్షణ, భద్రతా అంశాలను వ్యూహాత్మక, అంతర్జాతీయ భాగస్వామ్యాన్ని సమీక్షించారు. ద్వైపాక్షిక సంబంధాలను, ప్రాంతీయ శాంతి భద్రతలను కాపాడేందుకు కట్టుబడి ఉన్నామని, ఇరు పక్షాలు పునరుద్ఘాటించాయి. పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో జపాన్ భారత్ కు తెలిపిన మద్దతు పట్ల రాజ్ నాథ్ సింగ్ కృతజ్ఞతలు తెలిపారు.

(సౌండ్ బైట్ రాజ్ నాథ్ సింగ్)

ఎన్.ఎస్.డి.

BREAK

ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

SHAH-CRIMINAL LAW DELHI

కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి అమిత్ షా అధ్యక్షతన న్యూఢిల్లీలో కొత్త నేర చట్టాల అమలు సమీక్షా సమావేశం జరుగుతోంది. ఢిల్లీ లెఫ్ట్ నెంట్ గవర్నర్ వినయ్ సక్సేనా, ముఖ్యమంత్రి రేఖా గుప్తా, ఢిల్లీ హోంమంత్రి ఆశిష్ సూద్ ఈ సమావేశానికి హాజరయ్యారు. భారతీయ న్యాయ సంహిత 2023, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత 2023, భారతీయ సాక్ష్య అధినియం 2023 అనే ఈ మూడు కొత్త నేర చట్టాలు గత ఏడాది జూలైలో అమల్లోకి వచ్చిన సంగతి తెల్సిందే.

ఎన్.ఎస్.డి.

JAISHANKAR-JAPAN SPEAKER

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్.జయశంకర్ ఈ రోజు న్యూఢిల్లీలో జపాన్ పార్లమెంట్ స్పీకర్ ఫుకు షిరో నుకాగాతో సమావేశమయ్యారు. ఇటీవల పెహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ సానుభూతిని వ్యక్తం చేసినందుకు నుకాగాకు - జయశంకర్ కృతజ్నతలు తెలిపారు. భారత్ – జపాన్ల మధ్య సత్సంబంధాలను కొనసాగించడంలో నుకాగా నాయకత్వాన్ని అభినందించారు. ఇరు దేశాల మధ్య నైపుణ్యాలను, వ్యాపార సంబంధాలు, సాంకేతికతలను అభివృద్ధి చేయాలన్న లక్ష్యానికి కట్టుబడి ఉండాలన్న అభిప్రాయాన్ని ఇరువురు నాయకులు వ్యక్తం చేశారు.

NSD

MISS WORLD

హైదరాబాద్ లో మిస్ వరల్డ్ అందాల పోటీలు నిర్వహించేందుకు నగరం సర్వాంగ సుందరంగా సిద్ధమవుతోంది. వంద దేశాల నుంచి వచ్చే అందాల భామలకు శంషాబాద్ విమానాశ్రయంలో

ఆహ్వానం పలికేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అంతర్జాతీయ ప్రతినిధులకు తెలంగాణ సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ రోజు నుంచి విదేశీ ప్రతినిధులు కూడా వస్తారు. ఇందుకోసం విమానాశ్రయంలో ప్రత్యేక లాంజీలు, హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేశారు.

MSL

IMD-WEATHER

ఈరోజు గుజరాత్, ఆంధ్ర ప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. రేపటి వరకు బీహార్, ఒడిశా, హిమాచల్ ప్రదేశ్, ఝార్ఖండ్, జమ్మూ కాశ్మీర్, ఉత్తరాఖండ్, అస్సాం, మణిపూర్ పశ్చిమ బెంగాల్లో ఒక మోస్తరు వర్షం ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయని వాతావరణ శాఖ తెలియజేసింది. కేరళ, మాహేలో తీవ్రమైన వేడి కొనసాగుతుందని, తూర్పు రాజస్థాన్ లో ఇసుక దుమారాలు రేగుతాయని తెలిపింది. మరో పక్క ఛత్తీస్ ఘడ్, తూర్పు మధ్యప్రదేశ్, గుజరాత్, ఒడిస్సా, ఉత్తరఖండ్ లో వడగళ్ల వానలు కురవచ్చుని వాతావరణ శాఖ వెల్లడించింది.

NSD

IPL

ఐపిఎల్ క్రికెట్ లో భాగంగా ఈ సాయంత్రం హైదరాబాద్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు – ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుతో ఆడుతుంది. ఈ మ్యాచ్ సాయంత్రం ఏడున్నరకు గంటలకు ప్రారంభమవుతుంది. ప్రస్తుతం హైదరాబాద్ జట్టు పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానంలో వుండగా, ఢిల్లీ జట్టు 5వ స్థానంలో వుంది. ఇలా ఉండగా, హైదరాబాద్ ఉప్పల్ స్టేడియం వద్ద విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు. చుట్టు పక్కల ట్రాఫిక్ నిబంధనలు విధించారు.

DESK

ఖేలో ఇండియా

ఖేలో ఇండియా యువ క్రీడలు ఈరోజు రెండవ రోజున కబడ్డీ, ఆర్చరీ, గట్కా వంటి పోటీలు నిర్వహించారు. మహిళల ఫుట్ బాల్ విభాగంలో బెగు సరైలోని రిఫైనరీ గ్రౌండ్ లో జరిగిన మ్యాచ్ లో తమిళనాడు జట్టు – బీహార్ జట్టును 2 – 1 గోల్స్ తేడాతో ఓడించింది. గట్కా మహిళల విభాగంలో బీహార్ జట్టు – గోవా జట్టును, అస్సాం – తెలంగాణ జట్టును ఓడించింది. గట్కా బృంద పోటీలో పంజాబ్, జార్ఖండ్, తమిళనాడు విజయపథం వైపుగా దూసుకెళ్లాయి. ఛండీగడ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర కూడా గట్కా బాలికల విభాగాల్లో విజయం సాధించాయి.

NSD

SC-WAQF ACT

2025 వక్ఫ్ సవరణ చట్టానికి రాజ్యాంగ చెల్లుబాటు అంశంపై దాఖలైన పిటీషన్ పై విచారణను సుప్రీంకోర్టు ఈ నెల 15 కు వాయిదా వేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తులు సంజయ్ కుమార్, కె.వి.విశ్వనాధన్ తో కూడిన ధర్మాసనం ఈ పిటీషన్ పై విచారణ జరుపుతూ, ఈ పిటీషన్ విచారణలో దాఖలైన కౌంటర్ అఫిడవిట్ ను తాము క్షుణ్ణంగా పరిశీలించలేదని అన్నారు. ఈ అంశాన్ని తాము రానున్న తదుపరి ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్ ధర్మాసనానికి సమర్పిస్తామన్నారు.

NSD

ఆకాశవాణి జాతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి రేపు ఉదయం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**GADKARI-HYDERABAD:** Union Road Transport and Highways Minister Nitin Gadkari today Gadkari will inaugurate and lais foundation stone to several highway projects in and around Hyderabad worth over 1500 crore rupees this evening. These projects include flyovers at BHEL and Amberpet, and signal free six laning of highway between Aramghar and Shamshabad. Gadkari will also address a public meeting at Amberpet later this evening. Ealier,

inaugurated the Heartfulness and PayPal's Biochar Centre of Excellence to Empower Rural Entrepreneurs at Kanha Shanti Vanam near Shamshabad. The Centre has been established to provide skill development, and capacity building for rural entrepreneurs in villages for biochar. Gadkari said this unique initiative brings entrepreneurs and farmers together to equip them with modern agricultural technologies and know-how on farming. President and Founder Heartfulness Institute Kamlesh Patel (Daaji) and Senior Director PayPal Nath Parameshwaran were present. (MSL) 14

**MISS WORLD:** Hyderabad is gearing up to host the Miss World pageant with splendor. Special arrangements have been made at Shamshabad Airport to welcome beauty queens arriving from over 100 countries.Authorities have planned a traditional Telangana-style welcome for the international delegates. Starting today, the influx of foreign representatives is expected to rise. To accommodate this, special lounges and help desks have been set up at the airport.(MSL) 6

**GADKARI –ROADS:** Union Road Transport and Highways Minister Nitin Gadkari laid the foundation stone and dedicated to the nation multiple road projects worth 3,900 crore rupees at Sirpur Kagajnagar in Telangana today. Speaking on the occasion, Gadkari said, highway projects woth two lakh crore rupees will be undertaken in Telangana over the next three-four years, ensuring faster connectivity to Hyderabad from remote districts like Kothagudem and Mulugu. Gadkari stated that a greenfield highway will be constructed from Suryapet to Devarapalli, and a corridor from Nagpur to Vijayawada has already been initiated. He also mentioned that spiritual destinations such as Bhadrachalam, Basara, and Medaram will be connected through national highways. He also announced that the expansion works of the Jagityal-Karimnagar highway will be undertaken soon.The Minister said, the Indore-Hyderabad corridor of the New Green express highway will be completed by March next year, followed by the Surat- Nasik- Kurnool- Hyderabad- Chennai- Tiruvananthapuram Greenfield Highway by April 2026. speaking on the occasion, Union Minister of Coal and Mines, G Kishan Reddy said 32 out of the state's 33 districts are now linked to the state capital through highways due to continuous efforts by the Centre to improve the connectivity in Telangana.Addressing the gathering, Union Minister of State for Home Affairs B. Sanjay Kumar highlighted the Centre's infrastructure push in Telangana, with 1.25 lakh crore rupees already invested in highway development over the last decade. (MSL /PTC-ASFB) 21

EVE. INDIA-JAPAN DEFENCE MIN

Defence Minister Rajnath Singh today held a bilateral meeting with his Japanese counterpart General Nakatani in New Delhi. Both sides condemned terrorism in all its forms and reviewed the defence and security pillars of the India-Japan Special Strategic and Global Partnership. They also reaffirmed their commitment towards strengthening the bilateral relations and contributing towards regional peace. The Ministers welcomed the growing diversity and frequency of defence exercises and exchanges between the two countries, and concurred to enhance the scope and complexity of these engagements. Both leaders agreed to add new dimensions to the robust maritime cooperation between India and Japan.

In his opening remarks, Mr Singh thanked the government of Japan for their strong expression of solidarity with India in wake of the Pahalgam terrorist attack. He complimented General Nakatani for his immense contribution to deepening the Indo-Japan defence relations.

Mr Singh condemned Pakistan's state policy of cross-border terrorism against India, perpetrated through state and non-state actors. He stated that such attacks destabilise regional peace and security. The Defence Minister called for a unified stand against terrorism and the state-sponsored actions that perpetuate it.

(S/B -RAJNATH SINGH)

The Japanese Defense Minister expressed his condolences for the tragic terrorist attack in Pahalgam, Jammu & Kashmir and offered full support to India.

Mr Singh outlined the capability of Indian defence industry particularly its potential to collaborate with the Japanese side on new areas including Tank engines and Aero Engines. He highlighted the capabilities in the areas of Maintenance Repair and Overhaul operations. Both sides agreed to enhance industry cooperation, including exploring collaboration in niche domains such as automation and Artificial Intelligence. The two Ministers also decided to take forward the cooperation in emerging areas like Cyber and Space.

Ahead of the meeting, General Nakatani was given a Tri Services Guard of Honour. He laid a wreath at National War Memorial and paid homage to the fallen heroes.

India and Japan share a long-term friendship, which has further gained qualitative momentum after the elevation of this collaboration to Special Strategic and Global Partnership in 2014. The Dialogue ended with strong commitment by both sides to enhance the bilateral defence cooperation.

<><><>

SHAH-CRIMINAL LAW DELHI

Union Home Minister and Minister of Cooperation, Amit Shah, is chairing a meeting to review the implementation of New Criminal Laws in New Delhi. Delhi Lieutenant Governor Vinai Saxena, Chief Minister Rekha Gupta and Delhi Home Minister Ashish Sood are also present in the meeting.

The three new Criminal Laws - Bharatiya Nyaya Sanhita, 2023, Bharatiya Nagarik Suraksha Sanhita, 2023, and Bharatiya Sakshya Adhiniyam, 2023 came into force in July last year.

JAISHANKAR-JAPAN SPEAKER

External Afairs Minister Dr S Jaishankar met Speaker of House of Representatives of Japan Fukushiro Nukaga today in New Delhi along with his Parliamentary colleagues and business delegation. In a social media post, Dr Jaishankar said, he thanked Mr Nukaga for the expression of solidarity and support on the Pahalgam terrorist attack. He appreciated his leadership in developing this natural relationship between India and Japan. They agreed to develop the agenda of increasing talent exchanges, enhancing business linkages and building technology partnership.

EVE KHELO INDIA

On the second day of the Khelo India Youth Games, several competitions related to Kabaddi, Archery, and Gatka were held. In girl's category football, Tamil Nadu defeated Bihar by 2-1. This match was played at the Refinery Ground in Begusarai. In the team event competitions of Gatka, Bihar defeated Goa in the girls' category.

Similarly in the girls' category, Assam defeated Telangana. Punjab, Jharkhand, and Tamil Nadu also emerged victorious in the group event in Gatka. Chandigarh, Madhya Pradesh, and Maharashtra secured victories by defeating their respective opponents in Gatka events for girls.